ప్రజాశక్తి
గురువారం 25 డిసెంబర్ 2025 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

రికవరీ చేసిన సెల్‌ఫోన్లతో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

భారీగా సెల్‌ఫోన్లు రికవరీ

- 342 ఫోన్లు యజమానులకు అందజేత
- సాంకేతిక విభాగాన్ని ప్రత్యేకంగా అభినందించిన ఎస్పీ

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రకాశం జిల్లాలో వివిధ సందర్భాలలో చోరీకి గురైన, ప్రజలు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బుధవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో సంబంధిత బాధితులకు జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మిస్సింగ్ మొబైల్ ఫోన్లను ట్రేస్ చేయుటకు ప్రత్యేక బందాన్ని ఏర్పాటు చేసి గుర్తించామని తెలిపారు. మొబైల్ ట్రేసింగ్ ద్వారా గత 3 నెలల కాలంలో ప్రస్తుతం 5వ విడతలో రికవరీ చేసిన 342 మొబైల్ ఫోన్ల విలువ సుమారు రూ.50 లక్షలుగా ఉందన్నారు. రికవరీలో యాపిల్, శాంసంగ్, వివో, రెడ్‌మి, ఒప్పో, వన్‌ప్లస్ తదితర కంపెనీలకు చెందిన మొత్తం 342 మొబైల్ ఫోన్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా గుర్తించి, రికవరీ చేశామన్నారు. ప్రజల ఆస్తుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు ఫోన్లు కోల్పోయిన బాధితుల బాధను అర్థం చేసుకుని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మొబైల్ ఫోన్లు రికవరీ చేశామని ఎస్పీ పేర్కొన్నారు. 2021 నవంబర్ నుండి ఇప్పటి వరకు 5 విడతల్లో కలిపి మొత్తం 6,776 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగిందన్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.9 కోట్ల 50 లక్షలుగా ఉందన్నారు. ఈ మొబైల్ ఫోన్లను మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా గుర్తించి సంబంధిత బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. ఎవరైనా ఎక్కువ విలువ గల మొబైల్ ఫోన్‌ను ▶ 2లో

మార్కాపురం జిల్లాపై

200కు పైగా వినతులు

- దర్శి నియోజకవర్గంపైనే మిశ్రమంగా అభ్యంతరాలు
- నెలాఖరులోపు మార్కాపురం జిల్లాపై గజిట్ ఇచ్చే అవకాశం
- ఈ నెల 27 వరకూ అభ్యంతరాలు, సూచనల స్వీకరణకు గడువు



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మార్కాపురం జిల్లా ఏర్పాటు, కందుకూరు, అద్దంకి నియోజకవర్గాలు ప్రకాశంలో విలీనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. అధికారికంగా జరగాల్సిన ప్రక్రియ మాత్రం నడుస్తోంది. గత నెల 27న సిఎం చంద్రబాబు కొత్త జిల్లాల మార్పులు, చేర్పులపై కేబినెట్ సబ్‌కమిటీ ఇచ్చిన నివేదికకు ఆమోదం తెలిపారు. మరుసటి రోజు నుంచే అభ్యంతరాల స్వీకరణ, సూచనలు సలహాల కోసం నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 27 వరకూ వినతులకు గడువు వుంది. ఆ తర్వాత జిల్లాలపై గజిట్ నోటిఫికేషన్ జారీ చేసే అవకాశాలున్నాయి. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం బట్టి ఎప్పుడనేది స్పష్టమవుతుంది. ఇప్పటివరకూ 200కు పైగానే వినతులు అందాయి. కొందరు మార్కాపురంలోనూ, కొందరు ఒంగోలు కలెక్టరేట్ కార్యాలయంలో అర్జీలు ఇచ్చారు. అభ్యంతరాలు వివిధ రూపాల్లో వచ్చాయి. అందిన వినతుల్లో ఎక్కువ శాతం దర్శి నియోజకవర్గంపైనే అందాయి. దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురంలో కలపాలని వైసిపి వర్గాల నుంచి అందినట్లు సమాచారం. ఎక్కువ అభిప్రాయాలు మార్కాపురం డివిజన్ నుంచే అందాయి. ఇక దర్శి నియోజకవర్గం నుంచీ మిశ్రమంగా అందాయి. కొందరు దర్శి నియోజకవర్గాన్ని ఒంగోలులోనే ఉంచాలని కోరుతున్నారు. దొనకొండ, కురిచేడు మండలాలను మాత్రమే మార్కాపురంలో ఉంచాలని కొన్ని వినతులు అందాయి.

మార్కాపురం ప్రాంత రాజకీయ పార్టీలు, నేతలు కూడా దొనకొండ, కురిచేడు మండలాలను మార్కాపురం జిల్లాలో కలపాలని కోరుతున్నారు. అయితే ఎక్కువ చర్చలో దొనకొండ మండలం ఉంది. ఇక్కడ పారిశ్రామిక వాడగా అభివృద్ధి చేయాలనే ప్రణాళిక ఉన్నందున దీన్ని మార్కాపురం ప్రాంతంలో కలిపితే ఎయిర్‌పోర్టు, పరిశ్రమలు ఆ జిల్లాకు అనుకూలంగా ఉంటాయని, అభివృద్ధి చెందడానికి వనరులుగా ఉంటాయనే చర్చ ముందుకు వచ్చింది. మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి దీనిపై స్పందించారు. పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి మౌనంగా ఉన్నారు. దొనకొండ, కురిచేడు మండలాలను మార్కాపురం జిల్లాలోనే ఉంచాలని సిపిఎం నేతలు బుధవారం నాడు మార్కాపురంలో అధికారులకు వినతిపత్రం అందించారు. దీనిపై కొన్ని పార్టీలు స్పష్టతకు రాలేకపోతున్నాయి. దొనకొండ ▶ 2లో

విద్యుత్ కాంతులతో చర్చి

క్రిస్మస్ వేడుకలు..

క్రిస్మస్ పండుగ సందర్భంగా నగరంలోని చర్చిలన్నీ విద్యుత్ కాంతులతో విరాజిల్లుతున్నాయి. బుధవారం రాత్రి ప్రధాన చర్చిల్లో కేక్ కట్ చేశారు. కొవ్వొత్తులు వెలిగించి.. ప్రార్ధనలు చేశారు. ఒంగోలులోని జువెట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చిలో జరిగిన వేడుకల్లో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

- ప్రజాశక్తి, ఒంగోలు ఫొటోగ్రాఫర్

క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న ఎంపీ మాగుంట

అధికారులకు సూచనలిస్తున్న ఎస్పీ బి.ఉమామహేశ్వర్

ఉగాది తర్వాత కొత్త పింఛన్లు

- అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి
- మంత్రి బాలవీరాంజనేయస్వామి
- ఆవులమందలో అభివృద్ధి పనులు ప్రారంభం

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉగాది తరువాత కొత్త పెన్షన్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. అన్ని వర్గాల అబివద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. బుధవారం దర్శి నియోజకవర్గం, కురిచేడు మండలంలోని అవులమంద పంచాయతీలో పలు అభివ ద్ధి కార్యక్రమాలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మీతో కలిసి ప్రారంభించారు. మంత్రి స్వామి మాట్లాడుతూ అవులమంద పంచాయతీలో సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, మినీ గోకులం షెడ్లను ప్రారంభించడం ఎంతో ఆనందదాయకమన్నారు. పాస్టర్ల పెండింగ్ బకాయిలను కూడా ప్రభుత్వం విడుదల చేసిందని ▶ 2లో

జాతీయ రహదారులపై

రోడ్ సేఫ్టీ స్క్వాడ్స్ ఏర్పాటు

- హైవేలపైనే అధికంగా ప్రమాదాలు
- ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి
- ఎస్పీ బి.ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జాతీయ రహదారులపైనే అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామని, ఈ మూడు జాతీయ రహదారులపై 9 రోడ్ సేఫ్టీ స్క్వాడ్స్ ఏర్పాటు చేశామని ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. జాతీయ రహదారులపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. బాపట్ల రూరల్, కర్లపాలెం, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, రేపల్లె టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని జాతీయ రహదారి 216పై ఉన్న బ్లాక్ స్పాట్స్, యాక్సిడెంట్ ప్రోన్ ప్రదేశాలను బుధవారం జిల్లా ఎస్పీ పరిశీలించారు. బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హోలీ క్రాస్ హైస్కూల్, హైజర్‌పేట, కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని సతీష్ ఫుడ్‌పార్క్, చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపాలెం సెంటర్, చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్‌పేస్‌పేల్ టెక్స్టైల్స్, చెరుకుపల్లి గ్రామంలోని అంబేద్కర్ సెంటర్, భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేమవరం జంక్షన్, ఓలేరు జంక్షన్ల వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు ▶ 2లో

మార్కాపురం జిల్లాపై 200కు పైగా వినతులు

(మొదటిపేజీ తరువాయి)

మండలంలో తెలుగుదేశం, వైసిపి నేతలు మౌనంగానే ఉన్నారు. ఎవరూ దీనిపై స్పందించడం లేదు. పరిస్థితి చూస్తే స్థానిక నేతలూ కొంత గందరగోళంగానే ఉన్నారు. బయట ప్రాంతాల్లో నేతలే ఈ ప్రకటనలు చేస్తున్నారు. పార్టీ అధిష్టానాలు తీసుకునే నిర్ణయం ఎలా ఉంటే అలా పోతున్నారు. వ్యతిరేకంగా ఎందుకు స్పందించడం అనే భావన పార్టీల్లో కనిపిస్తోంది. కొందరు రిటైర్డు ఉద్యోగులు వెళ్లి సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. దొనకొండను మార్కాపురం జిల్లాలోనే ఉంచాలని కోరారు. ఏదేమైనప్పటికీ వచ్చిన ఎక్కువ శాతం వినతుల్లో అభిప్రాయాలు ఎలా ఉన్నా దర్శి నియోజకవర్గంపైనే ఉన్నాయని అధికారులు గుర్తించారు. ఇక అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను ప్రకాశంలో విలీనం చేయాలనే నిర్ణయంపై పూర్తిస్థాయిలో సానుకూలత వచ్చింది. కలిసేది ఎప్పుడా..? ఎప్పుడా..? అని ఎదురుచూస్తున్నారు. పార్టీలు, జనం నుంచి వచ్చిన వినతులు, అభ్యంతరాలను క్రోడీకరించి రాష్ట్ర ప్రభుత్వానికి లేదా కేబినెట్ సబ్‌కమిటీకి నివేదించాల్సి ఉంది. ఇక గజిట్ వెలువడితే జిల్లా ఏర్పాటు ప్రక్రియ దాదాపుగా పూర్తయినట్లే..! ఈ నిర్ణయం ఈ నెలాఖరులోపే తీసుకునే అవకాశాలున్నాయని భావిస్తున్నారు.

రోడ్ సేఫ్టీ స్క్వాడ్స్ ఏర్పాటు

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతున్న ప్రదేశాలను పరిశీలించారు. జాతీయ రహదారుల్లో కలిసే అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, స్పీడ్ బ్రేకర్లు ఉన్నట్లు వాహనచోదకులు దూరం నుంచే గుర్తించేలా వాటి ముందు తెలుపు రంగు గీతలు వేయాలన్నారు. స్కూల్ జోన్లు, పాదచారులు రహదారి దాటే ప్రాంతాల్లో కచ్చితంగా హెచ్చరిక బోర్డులు వాహనదారులకు స్పష్టంగా కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని, జీబ్రా క్రాసింగ్ లైన్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి సమర్థవంతంగా పనిచేసేలా చూసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో రోడ్డు భద్రత అంశాన్ని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకొని జిల్లాలో జాతీయ రహదార్లు-16, 216, నామ్ హైవేలు ప్రధానంగా వెళుతున్నాయని, దాదాపు 183 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు జిల్లా నుంచి ప్రయాణిస్తున్నాయని తెలిపారు. ప్రతి స్క్వాడ్‌లో పోలీస్ సిబ్బందితో పాటు జాతీయ రహదారి సిబ్బంది, రవాణా శాఖ అధికారులు, టోల్ ప్లాజా సిబ్బంది ఉంటారని, వీరందరికీ ప్రత్యేక శిక్షణ అందించామని తెలిపారు.అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ఆరు పోలీస్ స్టేషన్లను గుర్తించామని, వాటితో పాటు మిగిలిన స్టేషన్ల పరిధిలో కూడా ప్రమాదాలను తగ్గించేందుకు బ్లాక్ స్పాట్స్ గుర్తించి, ఇంజినీరింగ్ లోపాలను సరిచేస్తూ, సంబంధిత శాఖలతో సమన్వయంతో పనిచేస్తున్నామన్నారు.. రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు అవగాహన కార్యక్రమాలతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపడుతున్నామన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల తలకు కలిగే రక్షణ, ఓవర్ స్పీడ్ వల్ల కలిగే ప్రమాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల, రేపల్లె డీఎస్పీలు జి.రామాంజనేయులు, ఏ. శ్రీనివాసరావు, సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్‌ఐలు, జాతీయ రహదారి-216 అధికారులు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఉగాది తర్వాత కొత్త పింఛన్లు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం చర్చిల నిర్మాణాలకి నిధులు మంజూరు చేస్తే వాటిని గత ప్రభుత్వం ఆపేసిందని, ఇప్పుడు మరలా చర్చి నిర్మాణాలకు నిధులు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఎన్నికల ముందు చెప్పిన ప్రతి హామీని ప్రభుత్వం తూచా తప్పక అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనంలో భాగంగా ఎంత మంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకి తల్లుల ఖాతాలలో నగదు జమ చేస్తున్నామన్నారు. త్వరలో హెల్త్ ఇన్సూరెన్స్ ఏ హాస్పిటల్‌లో అయిన రూ.25 లక్షల వరకు అన్ని వర్గాల ప్రజలకు వైద్యం చేయించుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సంక్రాంతి పండుగ తర్వాత ఇప్పటికే నమోదు చేసుకున్న ఇళ్లను ప్రాధాన్యత క్రమంలో ఇవ్వటం జరుగుతుందన్నారు. కొత్తగా రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. భర్త చనిపోయిన వెంటనే పెన్షన్లు ఇస్తున్నామన్నారు. దర్శిలో ఆగిపోయిన డ్రైవింగ్ స్కూల్‌ను మళ్ళీ తిరిగి తీసుకువస్తామన్నారు. దర్శిలో కొన్ని గురుకుల పాఠశాలలను కూడా తీసుకువస్తే గత ప్రభుత్వం ఆపిందని, మరలా వాటిని తిరిగి తీసుకువస్తున్నట్లు తెలిపారు. మీరందరూ కోరుకున్నట్లు గానే దర్శిని ప్రకాశం జిల్లా లో ఉంచామన్నారు. ఈ నియోజకవర్గ అభివద్ధికి నిరతరం కషి చేస్తున్న ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మీని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గ అభివద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పేద, వెనుకబడిన ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మా ప్రభుత్వానికి అభివద్ధి, సంక్షేమం రెండు కళ్లన్నారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇంత గొప్పగా అభివ ద్ధి చేస్తున్న మన ప్రభుత్వానికి ప్రజలు ఎప్పుడూ అండగా ఉండాలన్నారు. దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి.లక్ష్మీ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ప్రజా ప్రభుత్వంగా ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. అనంతరం పాస్టర్లకి బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే పాపారావు, గ్రామ సర్పంచి చలంచర్ల కావేరి, టిడిపి నాయకుడు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, టిడిపి మండల అధ్యక్షుడు పిడతల నెమిలయ్య, మాజీ అధ్యక్షులు కాట్రాజు నాగరాజు, నీటి సంఘం మాజీ అధ్యక్షులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు, డాక్టర్ షేక్ సునీల్, కమతం నాగిరెడ్డి, దాసరి ఏడుకొండలు, గడ్డం బాలయ్య, రావిపాటి శ్రీను, కాటం చంద్రారెడ్డి పాల్గొన్నారు.

భారీగా సెల్‌ఫోన్లు రికవరీ

(మొదటిపేజీ తరువాయి)

తక్కువ ధరకు సెకండ్ హ్యాండ్ రూపంలో విక్రయించేందుకు ప్రయత్నిస్తే, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అటువంటి ఫోన్లను కొనవద్దని ఎస్పీ సూచించారు. అలాగే ఎవరైనా అనుమానాస్పదంగా మొబైల్ ఫోన్లు అమ్మడానికి వస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఒకవేళ సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ కొనాల్సిన పరిస్థితి వస్తే, తప్పనిసరిగా సక్రమమైన బిల్లును పరిశీలించి మాత్రమే కొనాలని సూచించారు.

వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశం

మొబైల్ ఫోన్ పోయినప్పుడు బాధితులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశాన్ని జిల్లా ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు. పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 కు ఫిర్యాదు పంపవచ్చునని, అవసరం అయితే బాధితులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయవచ్చన్నారు.

ఎస్పీ అభినందన

ఫోన్లను రికవరీ చేయడంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన జిల్లాలోని పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

నాయకులకు అభినందనలు

ప్రజాశక్తి - రాచర్ల : మండల పరిధిలోని అనుమలవీడు గ్రామానికి చెందిన అంబవరం శ్రీనివాస రెడ్డి టిడిపి ఒంగోలు పార్లమెంట్ ట్రెజరర్‌గా, గుర్రం దానియేలు ఒంగోలు పార్లమెంట్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎంపికయ్యారు. శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా వారికి పలువురు అభినందనలు తెలిపారు.

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా క్లయింట్ VERITAS FINANCE LIMITED గిద్దలూరు శాఖ వారి తరపున తెలియజేయడం ఏమనగా, దూదేకుల ఖాశిం తండ్రి ఉస్సేనయ్య నివాసం, 5వ వార్డు, 12వ బ్లాకు బ్రహ్మంగారి మఠం ఏరియాలో గిద్దలూరు నగర పంచాయితీ, గిద్దలూరు టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా అనే వారు నా క్లయింట్ బ్యాంకు లోన్ కొరకు సంప్రదించినారు. సదరు లోనుకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంటు నెంబరు 2456/2011, అనగా తేది: 26-04-2011 మరియు ఒరిజినల్ డాక్యుమెంటు నెంబరు 2671/1997 అనగా తేది : 21-06-1997 గల డాక్యుమెంట్స్ పోయినాయి అని తెలిపినారు. సదరు డాక్యుమెంట్స్ 5వ వార్డు, 12వ బ్లాకు, బ్రహ్మంగారి మఠం ఏరియాలో గిద్దలూరు నగర పంచాయితీ, గిద్దలూరు టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా లోని సర్వే నెంబరు 405, పైకి విస్తీర్ణం 540.5 చ.అడుగులు లేక 60.05 చ.గజములనకు సంబంధించినది. కావున ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పైన పేర్కొన్న ఒరిజినల్ డాక్యుమెంట్లు సంబంధించిన ఎవరికైనా హక్కులు, అధికారాలు, తాకట్టు, ఉన్న ఎడల ఈ తేది నుండి వారం రోజుల లోపల నాకు తగిన ఆధారములతో మీ అభ్యంతరములు తెలుపుకోగలరు. లేనిచో ఎలాంటి అభ్యంతరములు లేవని దూదేకుల ఖాశిం తండ్రి ఉస్సేనయ్య గారికి లోన్ మంజూరు చేయబడునని తెలియజేయడమైనది.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, మార్కాపురం ఆ.డి., గిద్దలూరు సబ్ రిజిష్ట్రార్ డిస్ట్రిక్ గిద్దలూరు మండలంలోని గిద్దలూరు నగర పంచాయితీ ఏరియాలో 5వ వార్డు, 12వ బ్లాకు, బ్రహ్మంగారి మఠం ఏరియా ప్రకాశం జిల్లా క్రింద వివరాలు
సర్వే నెంబరు : 405
విస్తీర్ణం : 540.5 చ. అడుగులు లేక 60.05 చ.గజములు

హద్దులు :

తూర్పు : దాదిరెడ్డి ఆదిలక్ష్మమ్మ ఇదే నెంబరు ప్లాటులోని 1/2 భాగము ప్లాటులో నిర్మించిన మిద్దె
దక్షిణము : రాకపోకల రోడ్డు
పడమర : మానం రోశిరెడ్డి విక్రయించిన స్థలము
ఉత్తరం : మారుతి ప్రసాద్ విక్రయించిన ఇదే నెంబరులోని స్థలము

గిద్దలూరు
తేదీ: 24-12-2025

ఇట్లు
పరదేశి నిరంజన్ కుమార్, అడ్వకేట్
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
సెల్ నెం : 9849808651

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR AT BAPATLA, BAPPATLA DISTRICT
Arbitration Claim Petition No. 05/ 2023

M/s. Shri Ram Chits (P) Limited, ADDANKI Branch, Rep. by its Branch Manager / Foreman cum Legal Authorized Holder - Disputant

Vs

1. Anem Babu & another - Opponents

Notice

Opp-1: **Anem Babu,** S/o. **Subba Rao,** Aged about 40 years, Hindu, R/o. D. No. 6-70,Tallur (MD), Prakasam DT.

Where as the above named disputant has instituted a claim for Recovery of **Rs. 1,91,866/-** (Rupees One Lakh ninety one Thousand eight Hundred and sixty six only) against you, are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the **05 TH Day of JANUARY 2026** at **O/o District Registrar, Bapatla 02.00 P.M** in the Afternoon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS,
BAPATALA, BAPATLA DIST.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR AT BAPATLA, BAPPATLA DISTRICT
Arbitration Claim Petition No. 03/ 2023

M/s. Shri Ram Chits (P) Limited, ADDANKI Branch, Rep. by its Branch Manager / Foreman cum Legal Authorized Holder - Disputant

Vs

1. Koppolu Manikya Rao & another - Opponents

Notice

Opp-2: **Chappidi Siva Kumar,** S/o **Koteswara Rao,** Aged about 44Years, Hindu, R/o:-Flat No.404, Opp. C Mall, 7 Hills Apartment, Chirala, Prakasam Dt.

Where as the above named disputant has instituted a claim for Recovery of **Rs.15,944/-**(Rupees Fifteen thousand nine hundred and forty four only) against you, are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the **05 TH Day of JANUARY 2026** at **O/o District Registrar, Bapatla 02.00 P.M** in the Afternoon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS,
BAPATALA, BAPATLA DIST.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS AT BAPATLA BAPATLA DISTRICT PRESENT:
ARBITRATION/CHIT FUND/CLAIM PETITION /ARC No.09/ 2025

M/s. Shriram chits (India) Pvt Ltd., formerly known as Shriram Chits Pvt Ltd, Chirala, Branch, Rep by its Manager (Legal) cum GPA Holder. - DISPUTANT

Vs

1. Bitra Saraswathi & 3 Others - OPPONENTS

Notice

Opp-3. Jonnadula Subba Rao, S/o. **Siva Ramarao,** aged about 31 years, R/o:- D.No.3- 91, Opposite Government ITI College, 4 th line, Tenali(MD), Tenali,522201.

Whereas the above named disputant has instituted a claim for recovery of **Rs.1,63,694/-** (One lakh sixty three thousand six hundred and ninety four only) against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the **05TH DAY OF JANUARY 2026** at O/o District Registrar, Bapatla **02.00 P.M** in the Afternoon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS
BAPATLA, BAPATLA DIST.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS AT BAPATLA BAPATLA DISTRICT PRESENT:
ARBITRATION/CHIT FUND/CLAIM PETITION /ARC No.10/ 2025

M/s. Shriram chits (India) Pvt Ltd., formerly known as Shriram Chits Pvt Ltd, Chirala, Branch, Rep by its Manager (Legal) cum GPA Holder. - DISPUTANT

Vs

1. Bitra Saraswathi & 3 Others - OPPONENTS

Notice

Opp-4. Killari Gopi, S/o. **Papa Rao,** aged about 28 years, W/as, Agri/horti/ Sericulture, MPEO, Emp Id-0674961, O/o. Gram Panchayat office, Stuvartpuram. R/o:-D.No.6- 97/1, yadav palem, cheruvu jammulapalem , Bapatla Dist,522113.

Whereas the above named disputant has instituted a claim for recovery of **Rs.11,88,800/-** (Rupees Eleven lakh eighty eight thousand eight hundred only) against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the **05 TH DAY OF JANUARY 2026** at O/o District Registrar, Bapatla **02.00 P.M** in the Afternoon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS
BAPATLA, BAPATLA DIST.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS AT BAPATLA BAPATLA DISTRICT PRESENT:
ARBITRATION/CHIT FUND/CLAIM PETITION /ARC No.24/ 2024

M/s. SHRIRAM CHITS INDIA (P) LTD., Chirala Branch, Rep by its Legal Manager/G.P.A.Holder .. Disputant.

Vs

1. Turlapati Vasudha Lakshmi, and 4 others, - OPPONENTS

Notice

Opp-3. Ayodhya Naga Bhushanam,
S/o. **Sambaiah,** aged about 55 years, W/as.SGT, Emp Code-0621239,O/o. R/o:-D.No.21-14-24/1, Kothapeta, tothavariveedhi, Ramalingaeswara peta, Tenali, Guntur Dist.522006.

Whereas the above named disputant has instituted a claim for recovery of **Rs.10,40,500/-** (Rupees Ten lakh forty thousand five hundred only) against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the **05 TH DAY OF JANUARY 2026** at O/o District Registrar, Bapatla **10.00A.M** in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS
BAPATLA, BAPATLA DIST.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS AT BAPATLA BAPATLA DISTRICT PRESENT:
ARBITRATION/CHIT FUND/CLAIM PETITION /ARC No.14/ 2025

M/s. Shriram chits (India) Pvt Ltd., formerly known as Shriram Chits Pvt Ltd, Chirala, Branch, Rep by its Manager (Legal) cum GPA Holder. - DISPUTANT

Vs

Mankena Mohan Narendra, & 4 Others .....OPPONENTS

1. Mankena Mohan Narendra, S/o. **M. Prasad,** aged about 30 years, R/o:- D.No.4-22-155, Vijilipeta, perala, chirala, Bapatla Dist-523157.

Whereas the above named disputant has instituted a claim for recovery of **Rs.4,66,500/-** (Rupees Four lakh sixty six thousand five hundred only) against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 05 TH DAY OF JANUARY 2026 at O/o District Registrar, Bapatla 02.00P.M in the Afternoon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS
BAPATLA, BAPATLA DIST.

ప్రజాశక్తి
3
గురువారం 25 డిసెంబర్ 2025

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని ఎబిఎం కాంపౌండులోని తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చి ఆధ్వర్యంలో మెగా క్రిస్మస్ కేరల్స్ నిర్వహించారు. తొలుత ఎస్‌వికెపి కళాశాల నుంచి పూల సుబ్బయ్య కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకలను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. క్రిస్మస్ పాటలతో క్రీస్తు సందేశాన్ని వినిపించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకునేలా నిర్వహించారు. ఈ కార్యక్రమ కన్వీనర్లుగా కె.జాన్‌వినయ్‌కుమార్, కె.బాబు ప్రసాద్, టిఎస్ జైపాల్, డి.బాబి, వి.శ్యాంప్రకాష్, పి.విజయ్, ఎస్.ప్రభుదాస్, బి.పాల్ మనోహర్, బి.సతీష్‌లు వ్యవహరించారు. తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చి అధ్యక్షుడు దేవరకొండ సామ్యూల్, ఉపాధ్యక్షులు గుర్రం ఆర్థర్, కార్యదర్శి పులుకూరి జయరావు, స్థానిక సంఘ కాపరి పులుకూరి అమృతేజ్, పట్టణంలోని క్రైస్తవులు పాల్గొన్నారు.

పెద్ద దోర్నాల : స్థానిక బట్టు విద్యా సంస్థలో కళాశాల చైర్మన్ బట్టు రమణ రెడ్డి ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఎస్ఐ వెంకట రమణయ్య మాట్లాడుతూ ప్రేమ, శాంతి, త్యాగం, మానవత్వానికి చిరునామా క్రీస్తు తత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బట్టు సుధాకర్ రెడ్డి, కళాశాల సిబ్బంది, బెంజిమెన్, హనోక్, బాషా, రిత్విక్ రెడ్డి, ప్రముఖవైద్యులు ప్రసాద్, ఎస్‌బిఐ మేనేజర్ సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాలలో కేక్ కట్ చేస్తున్న ఎస్ఐ

గిద్దలూరు : స్థానిక స్ప్రింగ్ బోర్డు పాఠశాలలో సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నారాయణ, ప్రిన్సిపల్ జాడి శ్వేత, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పొదిలి : పొదిలి పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర హైస్కూల్‌లో సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంటా క్లాజ్ వేషధారణలు, క్రిస్మస్ ట్రీ ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కారస్పాండెంట్ కెసిహెచ్. బ్రహ్మానంద రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా సన్ షైన్ ఉన్నత పాఠశాలలో క్రిస్మస్ ముందస్తు సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు శాంతా క్లాజా వేషధారణ అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సూర వెంకటేశ్వరరెడ్డి, రేణుక రెడ్డి, నాగయ్య సార్,కాశిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శింగరాయకొండ : శింగరాయకొండలోని స్మార్ట్ గ్లోబల్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రీస్తు పుట్టుక నాటకాన్ని ప్రదర్శించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.గీతారాణి క్రిస్మస్ మాట్లాడుతూ క్రిస్మస్ పండగ ప్రేమ, శాంతి, సంతోషాలకు చిహ్నంగా నిలుస్తుంది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకు ప్రారంభోత్సవంలో మంత్రి స్వామి

పెట్రోల్ బంకు ప్రారంభం

ప్రజాశక్తి -పామూరు.

మండల పరిధిలోని వగ్గంపలిలో నూతనంగా ఏర్పాటు చేసిన పిడిసిసి ఫిల్లింగ్ సెంటర్ (ఐఒ సిపెట్రోల్ బంక్) రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి , పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, మాజీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-మార్కాపురం

ఏదైనా వస్తువు కొనుగోలు చేసే ముందు వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని 'పాఠశాల వినియోగదాల సంఘం' కార్యదర్శి, స్కౌట్ మాస్టర్ సయ్యద్ సమీ ఉల్లా బాష సూచించారు. స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల తమ హక్కులు తెలుసుకోవాలన్నారు. మోసపోకుండా మెళకువలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు రవిశేఖర్, ఉపాధ్యాయులు చోడ రజనికుమార్, ఎస్.క్రిష్ణమూర్తి, బివి.మల్లికార్జున, మణికంఠ, చంద్రయాన్ స్కౌట్ ట్రూప్ విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి వ్యాఖ్యలు సరికాదు

ప్రజాశక్తి- కనిగిరి

కనిగిరి ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షుడు ముక్కు ఉగ్ర నర్సింహారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమంపై వ్యగంగా వాఖ్యలు చేయడం సరికాదని, పిడిసిసి మాజీ చైర్మన్ ప్రెసిడెంట్ వైఎం. ప్రసాద రెడ్డి ఒక ప్రకటన తెలిపారు. ఎమ్మెల్యే ఉగ్రకు వైద్యం యొక్క విలువ తెలుసునని, టీడీపీ అధినేత చంద్రబాబు మొప్పు కోసం వైసిపిపై విమర్శలు చేయడం తగదన్నారు. .

వృద్ధులకు దుప్పట్లు అందజేత

ప్రజాశక్తి-శింగరాయకొండ

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్, బస్టాండ్‌లోని అనాథ వద్ధులకు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానవత మండలశాఖ చైర్మన్ గుంటక రామలక్ష్మమ్మ, ప్రెసిడెంట్ సిహెచ్.సుధాకర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బి.పూర్ణచంద్రరావు, ట్రెజరర్ మహంకాలి నరసింహారావు, కమిటీ సభ్యులు కోటపాటి నారాయణ పాల్గొన్నారు. అనంతరం గవదగట్లవారిపాలెంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద మహిళ కొమరగిరి ముత్యాలుకు రూ. 5 వేల చెక్కు అందజేశారు.

దుప్పట్లు అందజేస్తున్న దాతలు

అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరించుకోవాలి

ప్రజాశక్తి - గిద్దలూరు

గిద్దలూరు పురపాలక సంఘం పరిధిలోని అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ రమణబాబు తెలిపారు. బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం(బీపీఎస్) ద్వారా సరిచేసుకోవడానికి ప్రభుత్వం అనుమతించిందని ,పట్టణంలో ప్లాన్‌కి విరుద్ధంగా కట్టిన భవనాలు బీపీఎస్ కింద క్రమబద్ధీకరించుకోవచ్చన్నారు. 1985 జనవరి 1 నుంచి 2025 ఆగస్టు 31లోపు నిర్మించిన భవనాల యజమానులు దరఖాస్తు చేసుకొనేందుకు అర్హులన్నారు. దరఖాస్తు చేసుకోవాలనుకున్న గహ యజమానులు రిజిస్టర్ సేల్ డీడ్ కాపీ, ఈసీ, మార్కెట్ విలువను ధ్రువీకరించే పత్రం, భవనం యొక్క ప్లాను, స్ట్రక్చర్ ఇంజినీర్ నుంచి భవన నాణ్యత పత్రం, ఎన్ క్లూజర్-4 పత్రం సమర్పించాల్సి ఉంటుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పాస్టర్లకు శుభవార్త

ప్రజాశక్తి - గిద్దలూరు

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని పాస్టర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారికి నిలిచిపోయిన 12 నెలల గౌరవవేతనం చెల్లించేందుకు నిధుల విడుదలకు తాజాగా సిఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ సందర్భంగా గిద్దలూరు కల్వరి ప్రసన్నత మినిస్టరీస్ పాస్టర్ జగన్ పాల్ తదితరులు టిడిపి రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఈటె స్వామిదాస్‌కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవులకు ముఖ్య పండుగ అయిన క్రిస్మస్ సందర్భంగా బకాయి వేతనాలు చెల్లిస్తున్న కూటమి ప్రభుత్వానికి, గిద్దలూరు ముత్తుముల అశోక్ రెడ్డికి కతజ్ఞతలు తెలియజేశారు.

ఒంగోలు పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్‌గా రామయ్య చౌదరి

ప్రజాశక్తి-కొండపి

ఒంగోలు పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్‌గా కొండపి మండలం వెన్నూరు గ్రామానికి చెందిన గొర్రెపాటి రామయ్య చౌదరి నియమితులయ్యారు. రామయ్యచౌదరి గతంలో కొండపి జడ్‌పిటిసిగా, మార్కెటింగ్ యార్డ్ కమిటీ చైర్మన్‌గా ఎనలేని సేవలు అందించారు. ఈ సందర్భంగా రామయ్య చౌదరికి కూటమి నాయకులు, నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రామయ్య చౌదరి మాట్లాడుతూ అందరినీ కలుపుకొని పోయి టిడిపి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని తెలిపారు.

రామయ్య చౌదరి

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎఒ డి.జవహర్ తెలిపారు. మండల పరిధిలోని పెద్ద బొమ్మలాపురం, బోడే నాయక్ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించి గ్రామ స్థాయి లో కార్య చరణ ప్రణాళిక తయారు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విఎఎ పరిపూర్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు : మండల పరిధిలోని జయవరం, తూర్పు నాయుడుపాలెం గ్రామాల్లో ఎఒ డి.యుగంధర రెడ్డి ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ రైతులు కలిసి క్షేత్ర సందర్శనలో భాగంగా శనగ పంటను పరిశీలించారు. పంటకు చీడపీడలు ఆశించినట్లు తెలిపారు. వాటి నివారణకు మందులు పిచికారీ చేసుకోవాలన్నారు. ఈ కారక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రామకష్ణారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకురాలు ప్రావీణ్య, రైతులు పాల్గొన్నారు.

దర్శి : ఎంటియు 1010 వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయదని ఎఒ కె.రాధ అన్నారు. మండల పరిధిలోని ఈస్ట్ వెంకటాపురం, లంకోజనంపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యకమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని మండలంలో నాలుగు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తారని తెలిపారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించడం ద్వారా సాగు ఖర్చు తగ్గటమే కాక భూమి ఆరోగ్యం కబాగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విఎఎలు సుధాకర్, హర్షవర్ధన్. రైతులు తదితరులు పాల్గొన్నారు.

29 నుంచి క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-టంగుటూరు

కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా జిల్లా స్థాయి లో టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నేతి రవికుమార్ తెలిపారు. టంగుటూరు మండలం కొణిజేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కీర్తిశేషులు బూదవాటి సోమయ్య నాయుడు జ్ఞాపకార్థం ఈ నెల 29 నుంచి ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విజేతలకు మెదటి బహుమతి రూ.60,000, ద్వితీ బహుమతిగా రూ.30,000, తృతీయ బహుమతిగా రూ. 20,000, నాల్గవ బహుమతిగా రూ.10,000 అందజేయనున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ 80 టీములకు మాత్రమే పరిమితమని నిర్వాహకులు బి. కిరణ్ తెలిపారు.

విహార యాత్రలో విద్యార్థులు

ప్రజాశక్తి-కొండపి

విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొం దించేందుకు విజ్ఞాన విహార యాత్రలు దోహద పడతాయని పెట్లూరు సహజానంద హైస్కూల్ కరస్పాండెంట్ అడ్డాల శ్రీనివాసరావు తెలిపారు. కొండపి మండలం పెట్లూరు గ్రామంలోని ఉన్న సహజానంద స్కూల్ విద్యార్థులకు బుధవారం విజ్ఞాన విహారయాత్రకు వెళ్లారు. శ్రీహరి కోట నుంచి ఆకాశంలోకి దూసుకు వెళ్తున్న రాకెట్ లాంచింగ్. ఎల్‌ఎంవిబ్లూబర్డ్ బ్లాక్ -2 మిషన్ ఉపగ్రహ ప్రయోగానికి వీక్షించేందుకు వెళ్లారు. తిరుపతి జూపార్కు, అరుణాచలం, గోల్డెన్ టెంపుల్, కాణిపాకం కూడా దర్శించనున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

నిన్న ఫిర్యాదు... నేడు వెనక్కి..

ప్రజాశక్తి-శింగరాయకొండ

అక్రమ వెంచర్లు, అక్రమ రొయ్యల ఫ్యాక్టలరీపై చర్యలు తీసుకోవాలంటూ వైసిపి ఆధ్వర్యంలో తహశీల్దార్ ఎన్‌వి బి.రాజేష్‌కు మంగళవారం మంగళవారం ఫిర్యాదు చేశారు.పాత శింగరాయకొండ గ్రామానికి వైసిపి నాయకుడు గాలి బుజ్జి ఆ ఫిర్యాదులో తనకు సంబంధం లేదని తహశీల్దారు మాట్లాడి ఆ ఫిర్యాదును వెనక్కి తీసుకున్నారు.ఫిర్యాదు వెనక్కి తీసుకోవడంపై మండలంలో చర్చవ నడుస్తోంది

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

'ప్రజాశక్తి' క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - అద్దంకి

పేదల పక్షాన 'ప్రజాశక్తి దినపత్రిక' నిలుస్తుందని, నిజం నిర్భయంగా ప్రజలకు చేరవేయడంలో ప్రజాశక్తి ముందు వరుసలో ఉంటుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ప్రజాశక్తి 2026 నూతన సంవత్సర అద్దంకి మండల క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజాశక్తి ఒంగోలు బ్యూరో ఎస్వి బ్రహ్మం, జనరల్ మేనేజర్ ఎంఎల్వి ప్రసాదరావు, తెలుగుదేశం మండల అధ్యక్షులు మానం మురళీమోహన్ దాస్, సందిరెడ్డి రమేష్, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు, ప్రజాశక్తి నియోజకవర్గ కన్వీనర్ బి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

దేవినేనికి మంత్రి గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి - బల్లికురవ

మండలంలోని ఉప్పుమాగులూరులో దేవినేని వేణుగోపాల్ భార్య నాగ భవాని ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. సమాచారం తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరు అడిగి తెలుసుకున్నారు. దేవినేని శివయ్య, ఎఎంసి వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర, చిడిపోతు నరేంద్ర, అమరనేని కాశీ విశ్వనాథం ఉన్నారు.

విరాళం అందజేస్తున్న బోయళ్ళ నారాయణరెడ్డి

రాజగోపుర నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - సిఎస్ పురం

మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో నూతన గాలిగోపుర నిర్మాణానికి సిఎస్‌పురం గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయళ్ళ నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు రూ.17 లక్షలు విరాళంగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఆయనను అభినందించారు.

అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఒ జివి కృష్ణారావు

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి - పీసీ పల్లి

మండలంలోని మురుగుమ్మి దళిత కాలనీలో పరిసరాల పరిశుభ్రత, తడి, పొడి చెత్త గురించి స్థానిక ఎంపిడిఒ జివి కృష్ణారావు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల వద్ద తడి, పొడి చెత్తను వేరుగా ఉంచి ఇండ్ల వద్దకు వచ్చిన చెత్త బండిలో వాటిని వేసి వీధులను శుభ్రంగా ఉంచాలని కోరారు

సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - నగరం

విశాఖపట్నంలో సిఐటియు 18వ అఖిలభారత మహాసభలు ఈనెల 31 నుంచి జనవరి 4వరకు జరుగనున్నట్లు సిఐటియు జిల్లా కోశాధికారి సిహెచ్ మణిలాల్ తెలిపారు. మహాసభల పోస్టర్స్ నగరం సెంటర్‌లో ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. మహాసభలకు దేశవ్యాప్తంగా 2వేలు మంది ప్రతినిధులు, 10 దేశాలు నుంచి కార్మిక సంఘాలు ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. జనవరి 4న లక్షలాది మందితో బహిరంగ సభ, డిసెంబర్ 27 నుంచి జనవరి 2 వరకు సాంస్కృతిక ఉత్సవాలు జరగనున్నాయని తెలిపారు. సాంస్కృతిక

పోస్టర్స్ ఆవిష్కరిస్తున్న సిహెచ్ మణిలాల్

ఉత్సవాలకు ప్రముఖ సినీ నటులు ప్రకాష్‌రాజ్, సుద్దాల అశోక్ తేజ, సింగర్ మంగ్లీ మరి కొంతమంది హాజరు కానున్నారని తెలిపారు. జిల్లాలో కార్మికులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, స్కీమ్ వర్కర్లు, అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్మికులను బానిసలుగా చేసే లేబర్ కోడ్ బిల్లుల రద్దు కోసం, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలనీ, కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని, స్కీం వర్కర్లను, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, డైలీవేజ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలనీ, బిల్డింగ్ సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని తదితర డిమాండ్లపై సభల్లో చర్చిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కె గోపి, ముఠా యూనియన్ అధ్యక్షులు జి మరియదాసు, ఆశవర్కర్స్ యూనియన్ నాయకులు డి సునంద, శ్రీను, ఏసోబు పాల్గొన్నారు.

సుబ్రమణ్యం జీవితం ఆదర్శం

ప్రజాశక్తి - రేపల్లె

యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎవిపికె సుబ్రహ్మణ్యం సేవలు చిరస్మరణీయమని, ఆయన ఉద్యమ స్పూర్తి ఆదర్శమని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక శ్రీ విశ్వ కాలేజీలో ఎవిపికె సుబ్రహ్మణ్యం సంస్మరణసభ బుధవారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పలువురు ఉపాధ్యాయ నేతలు పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో అడుగుల శ్రీనివాసు మాట్లాడుతూ నేను, నా కుటుంబం అనుకుంటు ఆస్తులు పోగేసుకొనే నేటి సమాజంలో ఉపాధ్యాయ వృత్తిలో పనిచేస్తూ కార్మిక, మధ్య తరగతి ఉద్యోగులు, ప్రజల సమస్యలపై అంకితభావంతో పోరాటం చేసిన సుబ్రహ్మణ్యం జీవితం ఆదర్శమని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం యుటిఎఫ్ కార్యకర్తగా చివరివరకు పనిచేశారని అన్నారు. నేటి సమాజంలో ఉన్నత ఆశయాల కోసం, సమాజ శ్రేయస్సు కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక,

సుబ్రహ్మణ్యంకు నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నేతలు

ఉద్యమంలో భాగస్వామ్యమైన సుబ్రహ్మణ్యం ఆశయాతో యుటిఎఫ్ పనిచేస్తుందని అన్నారు. సభకు యుటిఎఫ్ జిల్లా సహా అధ్యక్షులు ఎంవి సుబ్రమణ్యం అధ్యక్షత వహించారు. సభలో యుటిఎఫ్ నాయకులు కె సాయి ప్రసాద్, జి సుబ్రమణ్యస్వరావు, జిల్లా నాయకులు హరి ప్రియ, సిఐటియు జిల్లా కోశాధికారి సీహెచ్ మణిలాల్, యుటిఎఫ్ నాయకులు కె వెంకయ్య, కె విజయకుమార్, నగరం నాయకులు కె రాంబాబు, చక్క కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యశాల భవనానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - భటప్రోలు

భట్టిప్రోలు గ్రామ నడిబొడ్డున ప్రజల సౌకర్యార్థం నూతనంగా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల భవనం నిర్మించటం అభినందనీయమని శాసన సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. 1947లో ఆర్యవైశ్యులచే దానం ద్వారా అందించిన 20 సెంట్ల స్థలంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో ఇటీవల ఆ భవనాన్ని తొలగించారు. ప్రజలకు మెరుగైన ఆయుర్వేద వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆయుష్ శాఖ ద్వారా రూ.35 లక్షల నిధులు మంజూరు చేశారు. ఆ నిధులతో నూతన భవన నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఆసుపత్రి భవనం నిర్మాణంతో పరిసర

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆనంద్ బాబు

ప్రాంతాల ప్రజలకు మెరుగైన, సౌకర్య వంతమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్ వెంకటరమణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తనుకుంట్ల సాయిబాబా, నీటి సంఘం అధ్యక్షులు వై కరుణ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఐక్యత కోసం ఆటలు

ప్రజాశక్తి - రేపల్లె

కష్టజీవులతో నిరతరం ఉండే సిఐటియు కార్మిక వర్గం ఐక్యత కోసం ఆటపాట నిర్వహిస్తుందని సిఐటియు జిల్లా కోశాధికారి సిహెచ్ మణిలాల్ అన్నారు. పట్టణంలోని 15వ వార్డు గోడౌన్స్ వద్ద ప్రజా సంఘాలు, సిఐటియు, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆటలు, ముగ్గులు, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ ఒకచోట సంతోషంగా గడపటానికి సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో యువతీ, యువకులు, విద్యార్థినీ, విద్యార్థులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొనటంతో పండగ వాతావరణం ఏర్పడింది. సిఐటియు అఖిల భారత మహాసభలు విశాఖపట్నంలో జరుగుతున్న నేపథ్యంలో జనవరి 4న బహిరంగ సభ జయప్రదం చేయాలని కోరారు. డాన్స్, పాటలు, ముగ్గులు, రన్నింగ్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్స్, నడుస్తూ సూదిలో దారం, యువకులకు స్లోసైకిలింగ్

బహుమతులు అందజేస్తున్న మణిలాల్

విభాగలో మొదటి మూడు బహుమతులు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు కనపర్తి ప్రదీప్, కె కృపారావు, డివైఎఫ్ఐ కార్యదర్శి కెవి లక్ష్మణరావు, నాయకులు బి నాగరాజు, సిఐటియు నాయకులు, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ, ఐద్వా నాయకులు దానమ్మ, సుదీప్తి, సిఐటియు జె ధర్మరాజు, కె ఆశీర్వాదం, డి అగస్టీన్, కె రమేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం సూర్య ప్రకాష్, వై నవీన్ పాల్గొన్నారు.

బ్రహ్మేశ్వరరావును పరామర్శిస్తున్న ఎంపీ శ్రీనివాసరెడ్డి

బ్రహ్మేశ్వరరావుకు మాగుంట పరామర్శ

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండల కేంద్రమైన ముండ్లమూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు బేతపూడి బ్రహ్మేశ్వరరావు అనారోగ్య కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి గ్రామానికి వచ్చి బ్రహ్మేశ్వరావును పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలుగా ఆదుకుంటానని బరోసా ఇచ్చారు. మరొకసారి వస్తానని చెప్పారు. ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎంపి వెంట టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు సుంకర రాఘవరెడ్డి, దర్శి ఎఎంసి వైస్ చైర్మన్ కోడిగ మస్తానరావు, సర్పంచ్ మేదరమెట్ల నారాయణమ్మ, శంకరాపురం సర్పంచ్ కూరపాటి నారాయణస్వామి, పిఎసిఎస్ అధ్యక్షులు కాటూరి గురవయ్య, బేతపూడి రామారావు, గుంటుపల్లి రంగనాయకులు, కొర్రపాటి శ్రీనివాసరావు (చంటి), వీరపనేని సుబ్బారావు, పాశం వెంకటేశ్వరావు, కట్టా వెంకం బొట్లు, దొద్దాల శేషగిరిరావు ఉన్నారు.

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థినికి అభినందన

ప్రజాశక్తి - సిఎస్ పురం

వీడియో కాన్ఫరెన్స్‌లో జి ఎఫ్ఎల్ఎన్ గురించి, మండలంలోని ఆనికాలపల్లి పాఠశాల 5వ తరగతి విద్యార్థిని హఫ్సానా మంచి ప్రతిభ కనబరిచింది. జిల్లా పరిశీలకుల వారి సూచన మేరకు ఆ విద్యార్థినికి బుధవారం పాఠశాల అసెంబ్లీ సమయంలో క్లస్టర్ ఇంచార్జి హెచ్ఎం నాగినేని తిరుపతయ్య పాఠశాలకు వెళ్లి బహుమతి ఇచ్చి అభినందించారు. పాఠశాల హెచ్ఎం భారతి, ఉపాధ్యాయురాలు అలేఖ్యను అభినందించారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు నారిశెట్టి వెంకటరామయ్య, అంగన్‌వాడి కార్యకర్త షహనాజ్ పాల్గొన్నారు.

విద్యాశాఖ అధికారులకు అవార్డులు

ప్రజాశక్తి - పీసీపల్లి

మండల విద్యాశాఖ అధికారులు జి సంజీవ్, ఆర్ శ్రీనివాసులుకు పొదిలికి చెందిన హబీబుల్లా బేగ్ ఫౌండేషన్ అవార్డులు అందజేశారు. పొదిలిలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేసి ప్రశంసా పత్రాలు బుధవారం అందజేశారు. విద్యాభివృద్ధికి వీరిద్దరు చేస్తున్న సేవలు గుర్తించి అవార్డు ఇచ్చినట్లు తెలిపారు. వీరికి అవార్డు రావడం పట్ల మండలంలోని ఉపాధ్యాయ సంఘాలు నాయకులు, ఉపాధ్యాయులు, అధికారులు అభినందనలు తెలిపారు.

మార్కాపురం జిల్లాలో...

దొనకొండ, కురిచేడు మండలాలను కలపాలి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం జిల్లాలో... సమీపంలోని దర్శి నియోజకవర్గంలోని దొనకొండ, కురిచేడు మండలాలను చేర్చకపోవడంపై సిపిఎం అభ్యంతరం వ్యక్తం చేసింది. మార్కాపురం జిల్లాలో దొనకొండ, కురిచేడు మండలాలు కలపాలని కోరుతూ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.సోమయ్య మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఎన్నికల ముందు దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురం జిల్లాలో ఉంటుందని చెప్పారన్నారు. పశ్చిమ ప్రకాశంలో భాగమైన దర్శి నియోజకవర్గం లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మార్కాపురం కేంద్రంగా దగ్గరలో దొనకొండ, కురిచేడు మండలాలు ఉన్నాయన్నారు. ఆయా రెండు మండలాలు మార్కాపురంతో అవినాభావ సంబంధాలు కలిగి వున్నాయన్నారు. దొనకొండ నుంచి మార్కాపురానికి 25 కిలో మీటర్ల దూరం మాత్రమేనన్నారు. ఒంగోలు వెళ్లాలంటే 86 కిలో మీటర్లు ప్రయాణించాలన్నారు. కురిచేడు నుండి ఒంగోలు వెళ్లాలంటే 90 కిలో మీటర్ల దూరం ఉంటుందన్నారు. దూర ప్రయాణం కారణంగా పాలనా సౌలభ్యం ఉండదన్నారు. ప్రజల అభిప్రాయం పరిగణలోకి తీసుకోక పోవడంతో సరికాదన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన విధంగా కూటమి ప్రభుత్వం కూడా నిర్ణయాలు తీసుకోవడం జరుగ ుతోందన్నారు. దొనకొండ, కురిచేడు మండలాలను మార్కాపురం జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారి రవీంద్రారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డికెఎం రఫి, మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య, సిపిఎం నాయకులు ఏనుగుల సురేష్‌కుమార్, పి.రూబెన్, గంగిరెడ్డి రాజశేఖరరెడ్డి, జనమాల నాగయ్య, కట్టా సుబ్బారావు, చెన్నకేశవులు, కె.విజయభాస్కర్, వై.జడేజా, కె.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

మధ్యాహ్న భోజన పథకం తనిఖీ

ప్రజాశక్తి-మార్కాపురం

మండల పరిధిలోని గజ్జలకొండ గ్రామంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని తహశీల్దారు కె.చిరంజీవి బుధవారం తనిఖీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం స్థానిక పెట్రోల్ బంకును తహశీల్దారు కె.చిరంజీవి తనిఖీ నిర్వహించారు. పెట్రోల్ బంకులో ఉండాల్సిన వసతులు, సౌకర్యాలను పరిశీలించారు. నాణ్యత పాటించాలన్నారు.

నిత్యావసరాల కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలోని భగత్‌సింగ్‌నగర్‌లో టిడిపి రాష్ట్ర నాయకులు దూదేకుల మస్తానయ్య క్రిస్మస్ పండుగకు అవసరమైన నిత్యావసరాల కిట్లను బుధవారం పంపిణీ చేశారు. సుమారు 100 కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దూదేకుల మస్తానయ్య మిత్ర బృందం సభ్యులు 16వ వార్డు కౌన్సిలర్ దారివేముల హర్షిత బాబి, టిడిపి నాయకులు చల్లగాలి విద్యాసాగర్, మాకం అబ్రహం, శివకుమార్, కాయకాకుల తిరుపతయ్య యాదవ్, అల్లూరయ్య, మధు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యకు పెద్దపీట : లక్ష్మి

ప్రజాశక్తి-తాళ్లూరు

ప్రభుత్వ విద్యకు కూటమి ప్రభుత్వ పెద్ద పీట వేస్తున్నట్లు టిడిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టి పాటి లక్ష్మి తెలిపారు. మండల కేంద్రం తాళ్లూరులో రూ.194.21 లక్షలతో నిర్మించిన కస్తూరిబా బాలికల వసతి గృహాన్ని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలాశ్రీ బాలవీరాంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, టిడిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ విద్యాభివద్ధి ద్వారా సమాజం, కుటుంబాభివద్ధి, రాష్ట్ర అభివృద్ధి, దేశ సంపద అభివద్ధి సాధ్యమని తెలిపారు. ఈ విషయాన్ని గుర్తించిన ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యాభివద్ధికి చేస్తున్న కషిని అందరం ముక్తకంఠంతో అభినందించాలన్నారు. విద్యాభివద్ధికి పాఠశాలల్లో విలువలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు డాక్టర్ కడియాల లలిత సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఎఎంసి చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, తహశీల్దారు బివి.రమణారావు, ఎంపిడిఒ పి.అజిత, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్‌పిటిసి మార వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ ఇడమకంటికంటి వెంకటేశ్వరరెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర నాటకళాపరిషత్ అకాడమీ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబులరెడ్డి జిల్లా కార్యవర్గ కార్యదర్శి ఎం.రమేష్, పిఎసిఎస్ చైర్ పర్సన్లు వల్లభనేని సుబ్బయ్య, గొంది రమణారెడ్డి, నాయకులు వెంకట్రావు, రామకోటిరెడ్డి రమేష్ ,వేణు, ప్రిన్సిపాల్ సుజని తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భవన ప్రారంభోత్సవం లో మంత్రి, ఎంపీ మాగుంట

బహుమతులు అందజేత

ప్రజాశక్తి-టంగుటూరు : టంగుటూరు మండలం కందులూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రామకష్ణ దత్త ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో ఆయిల్ వినియోగదారులకు బుధవారం లక్కీ డ్రిప్ తీశారు. విజేతలకు గ్రామ టిడిపి నాయకుడు దామచర్ల బసవయ్య బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా ఎలక్ట్రికల్ స్కూటర్‌ను కందులూరు గ్రామానికి చెందిన గుంజి నాగరాజు గెలుపొందారు. రెండవ బహుమతిగా వాషింగ్ మెషిన్ నిడనూరు గ్రామానికి చెందిన బొచ్చు మహేష్, మూడో బహుమతిగా ఎల్‌ఇడి టివిని యరజర్ల గ్రామానికి చెందిన అన్నపురెడ్డి బాలాజీ గెలుపొందారు. వందమంది అభ్యర్థులకు రిటర్న్ గిఫ్టులు అందించారు. ఈ కార్యక్రమంలో డిపి నాయకులు గుండపనేని శ్రీనివాసరావు, ఉప్పలపాటి రామరాజు, పెట్రోల్ బంకు యజమానితుమ్మపూడి రామకృష్ణ పాల్గొన్నారు.

షెడ్ల నిర్మాణం పూర్తి చేయాలి

ప్రజాశక్తి- మద్దిపాడు

కాటిల్ షెడ్లు ను త్వరగా పూర్తి చేయాలని డ్వామా పిడి జి.జోసఫ్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని లింగంగుంట, పెద్దకొతపల్లి గ్రామాలలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లో ఇంకా మొదలు పెట్టని కాటిల్ షెడ్లు వివరాలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు త్వరగా కట్టుకోవాలని లేకపోతే క్యాన్సిల్ అవుతాయని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ధనుంజయవర్మ, టెక్నికల్ అసిస్టెంట్ హనుమాన్ ప్రసాదు, ఫీల్డ్ అసిస్టెంట్లు నరసింహ పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని నెన్నూరుపాడు పాఠశాలకు పాఠశాల ఇంగ్లీషు ఉపాధ్యాయుడు తంగెళ్ల శ్రీనివాసప్రసాదు రూ.15000 విలువైన మైక్ సెట్‌ను బుధవారం బహుకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు డి.చిరంజీవి మాట్లాడుతూ మంచి బోధనాపద్ధతులు అనుసరిస్తూ తంగెళ్ల శ్రీనివాసప్రసాద్ తోటి ఉపాధ్యాయులకు మార్గదర్శకుడుగా నిలిచారన్నారు. ముప్పరాజు వెంకటరావు మాట్లాడుతూ చక్కని భోదన సహజమైన ధాత్రుత్వ గుణంతో చిరంజీవి కొండపి ప్రభుత్వ హైస్కూల్‌లో కళావేదిను నిర్మిం చిన స్పూర్తిదాయకంగా నిలిచారన్నారు. మాలకొండయ్య మాట్లడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులు పాఠశాల చదివే ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని ఉన్నత విలువలతో ఉన్నత శిఖరాలు అధిరోహిచాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయడు,. ఉపాధ్యాయులు విద్యార్థులు శ్రీనివాసప్రసాదును ఘనంగా సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో రవణమ్మ, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-టంగుటూరు

విద్యార్థులు కష్టపడి బాగా చదివి పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని, టంగుటూరు మండలం తూర్పునాయుడు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు సుధారాణి తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు బుధవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు, పాఠశాల సిబ్బంది పి.సురేష్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు

స్టడీమెటీరియల్ అందజేస్తున్న హెచ్‌ఎం

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-టంగుటూరు

మండల పరిధిలోని తూర్పునాయుడు పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సహాయనిధి చెక్కులను మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి బుధవారం అందజేశారు. 37 మందికి రూ.30.38 లక్షల విలువైన చెక్కులు అందజేశారు. ఈ క్యాక్రమంలో ఎం. నిడమాలూరు గ్రామ టిడిపి నాయకుడు కాకుమాని శ్రీకాంత్, కొండపి నియోజక వర్గం పరిధిలోని వివిధ గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



టిడిపిలో పర్చూరుకు కీలక పదవులు

ప్రజాశక్తి - చిన్నగంజాం

నక్కల రాఘవయ్య

తెలుగుదేశం బాపట్ల పార్లమెంట్ కమిటీలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫారసు మేరకు నియోజకవర్గానికి ప్రాధాన్యత కల్పిస్తూ పలువురికి కీలక బాధ్యతలు అప్పగించారు. మండలంలోని కడవకుదురుకు చెందిన నక్కల రాఘవను పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, యదనపూడి మండలం పోలూరుకు చెందిన రావిపాటి సీతయ్యను పార్లమెంట్ ఉపాధ్యక్షులు, చిన్నగంజాం నుంచి సయ్యద్ ఆజాద్‌ను పార్లమెంట్ అధికార ప్రతినిధి, మార్టూరు నుంచి కాకోలు వెంకటేశ్వర్లును పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, పర్చూరు మండలం నాగులపాలెం నుంచి సుధారాణి పార్లమెంట్ కార్యదర్శిగా అధిష్టానం నియమించింది. నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ పార్టీకి మరింత బలం చేకూర్చాలని సూచించారు. పదవులకు వన్నె తీసుకొచ్చేలా ప్రజల్లో విశ్వాసం పెంచే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు.

విద్యార్థులను అభినందిస్తున్న సెయింట్ ఆన్స్ యాజమాన్యం

విజేతలుగా సెయింట్ ఆన్స్ విద్యార్థులు

ప్రజాశక్తి - వేటపాలెం

రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ ఫెస్టివల్ పోటీల్లో స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించినట్లు కళాశాల సెక్రటరీ వనమ రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. గుంటూరు హిందూ ఇంజనీరింగ్ కాలేజీ నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ ఫెస్టివల్ నందు జరిగిన వివిధ పోటీల్లో ఒవరాల్ చాంపియన్‌షిప్ సాదించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు తెలిపారు. మెన్స్, ఉమన్స్ వాలీబాల్, మెన్స్, ఉమెన్స్ బాట్‌మింటెన్, క్యారమ్సలో మెన్స్, ఉమెన్స్ పోటీల్లో విన్నర్స్‌గా ఉమన్స్ షాట్‌పుట్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవశం చేసుకొని ఒవర్‌ఆల్ చాంపియన్‌షిప్‌ను సాధించినట్లు పిడి అన్నం శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల జట్లకు నగదు బహుమతులు హిందూ ఇంజినీరింగ్ కాలేజీ నిర్వాహకులు ఇచ్చినట్లు తెలిపారు. బుధవారం కళాశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి, డైరెక్టర్ డాక్టర్ సి సుబ్బారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పిసిపల్లి ఎఒ ఎన్ రంగకృష్ణ

కందిలో వేప నూనెను పిచికారీ చేయాలి

ప్రజాశక్తి - పీసీపల్లి

కంది పంటలో వేప నూనెను పిచికారీ చేయడం వల్ల చీడ పీడలు నివారించవచ్చని ఎఒ ఎన్ రంగకృష్ణ తెలిపారు. మండలంలోని పిల్లివారిపల్లి, లక్ష్మక్కపల్లిలో రైతులతో మాట్లాడారు. వరి పైరు పరిశీలించి తెగుళ్ల నివారణకు, పంట దిగుబడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఎపిఎంఐపి పథకం ద్వారా రైతులకు వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై అంద చేస్తామని తెలిపారు.

చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే బహిష్కరణ

ఎస్పీ బి ఉమామహేశ్వర్

సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎస్‌పి బి ఉమామహేశ్వర్

ప్రజాశక్తి - రేపల్లె

రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే జిల్లా బహిష్కరణకు వెనుకాడబోమని ఎస్పీ బి ఉమామహేశ్వర్ హెచ్చరించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా స్థానిక స్టేషన్‌ను ఆయన బుధవారం తనిఖీ చేశారు. తొలుత పోలీసు సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్టేషన్ ఆవరణలోని మహాత్మా గాంధీజీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాల వేసి గౌరవ వందనం చేశారు. స్టేషన్ పరిసరాలు పరిశీలించారు. ఎస్‌హెచ్‌ఓ, రైటర్, కంప్యూటర్, కేస్ ప్రాపర్టీ భద్రపరిచిన గదులు తనిఖీ చేశారు. రిసెప్షన్ కౌంటర్ పరిశీలించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని చెప్పారు. పిర్యాదులను ఆన్‌లైన్ చేయాలని చెప్పారు. మహిళా పోలీసులు అంకితభావం, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. వివిధ కేసుల ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. దర్యాప్తు పురోగతి, సిసిటిఎన్ఎస్‌లో అప్లోడ్ చేసిన విధానం పరిశీలించారు. సాంకేతిక పరిజ్ఞానంతో పెండింగ్ కేసులు మరింత వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలోని 1027 మంది రౌడీ షీటర్లను తిరిగి బైండోవర్ చేస్తున్నామని తెలిపారు. గతంతో పోలిస్తే జిల్లాలో 20 శాతం నేరాలు తగ్గాయని చెప్పారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎ శ్రీనివాసరావు, టౌన్ సీఐ ఎ మల్లికార్జునరావు, ఎస్ఐ ఎస్ రాజశేఖర్ పాల్గొన్నారు.

చెరుకుపల్లి : ఇటీవల జాతీయ రహదారిపై ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో ఎస్‌పి బి ఉమామహేశ్వర్ బుధవారం ఆయా ప్రదేశాలు పరిశీలించారు. ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, అవసరమైన మేర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. కుంచాల వారిపాలెం, ఎన్ఎస్‌–ఎల్ టెక్స్‌టైల్ సమీపంలో, చెరుకుపల్లి ఐలాండ్ సెంటర్ వద్ద ప్రమాదం జరిగిన స్పాట్లను పరిశీలించి సూచనలు చేశారు. కార్యక్రమంలో రేపల్లె డిఎస్పి టి శ్రీనివాసరావు, రేపల్లె రూరల్ సీఐ సురేష్ బాబు, చెరుకుపల్లి ఎస్ఐ టి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

చెరుకుపల్లిలో ప్రమాదకర ప్రదేశాల్లు పరిశీలిస్తున్న ఎస్పీ

సముద్రపు నాచు తయారీ కేంద్రం సందర్శన

ప్రజాశక్తి - చిన్నగంజాం

చిన్నగంజాంలో సముద్రపు నాచు తయారీ కేంద్రాన్ని మత్స్యశాఖ అధికారులు బుధవారం సందర్శించారు. మండలంలోని ఏటిమొగ గ్రామం వద్ద కొమిరెడ్డి మాధవి చేపట్టిన సముద్రపు నాచు తయారీ కేంద్రాన్ని మత్స్యశాఖ కమీషనర్ రమాశంకర్, మాజీ ఐఎఎస్ అధికారి నాయక్ సందర్శించారు. కార్యక్రమంలో సిఎస్ఎంసిఆర్ఐ శాస్త్రవేత్త డాక్టర్ సతీష్, మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ పి సురేష్, మత్స్యశాఖ జిల్లా అధికారి కె శ్రీనివాస్ నాయక్, మత్స్యశాఖ ఉపసంచాలకులు పి గాలిదేముడు, మత్స్యశాఖ సహాయ సంచాలకులు బి కృష్ణ కిషోర్, చిన్నగంజా తహశీల్దారు జీవిగుంట ప్రభాకరరావు, ఎప్డిఓ రవీంద్ర పాల్గొన్నారు.

నాచును పరిశీలిస్తున్న కమిషనర్ రమాశంకర్

శనగలో యూరియా పిచికారీ చేయాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు

ప్రస్తుత వాతావరణంలో శనగ పంటలో బెట్ట నివారణకు యూరియా పిజికారి చేయాలని ఎఒ మేరెమ్మ సూచించారు. మండలంలోని అంబేద్కర్ నగర్, తాడి పర్తివారిపాలెం గ్రామాల్లో పొలం విలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులు పంట నమోదు చేయించుకోవాలని చెప్పారు. పాస్ పుస్తకం జిరాక్స్, బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డు జెరాక్స్‌లు ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో వీఎఎ మౌన, వనజ పాల్గొన్నారు.

చెరుకుపల్లి : మొక్కజొన్న పంట సాగులో సరైన సస్య రక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని ఎఒ ఎండి ఫారూఖ్ రైతులకు తెలిపారు. మండలంలోని తూర్పుపాలెం, ఆరేపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మొక్కజొన్నలో కలుపు నివారణకు టెంబోట్రియాన్ పిచికారి చేసుకుని కలుపును సమర్థవంతంగా నిర్మూలించుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఎఇఒ బిడి రామకృష్ణ, టి ప్రేమ్ కుమార్, వీఎఎ కె శివ శంకర్ పాల్గొన్నారు.

అద్దంకి : ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానం అవలంబించాలని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. ప్రకాశం జిల్లా ఆత్మ సౌజన్యంతో వివిధ గ్రామాల రైతులకు గత పదేళ్లుగా గోవాడ గ్రామం నందు ప్రకృతి వ్యవసాయం చేస్తున్న నరిశెట్టి రమేష్ బాబు వ్యవసాయ క్షేత్ర సందర్శనలో భాగంగా అధిక రసాయన ఎరువులు, పురుగు మందులు వాడటం వలన మానవుల ఆరోగ్యంతో పాటు భూమి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, వీఎఎ సీత, ప్రత్యూష, రాణి, శేషయ్య, శివాని, ఎఇఒ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : మండలంలోని ఓలేరులో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ సౌజన్యంతో నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించారు. రేపల్లె ఎడిఏ ఎ లక్ష్మి మాట్లాడుతూ సాంప్రదాయ యూరియా బదులుగా నానో యూరియా వాడటం ద్వారా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఎఒ బి బ్రహ్మారెడ్డి, ఎఇఒ టి అఖిల, విహెచ్ ఎ జ్యోతి పాల్గొన్నారు.

విద్యుత్ కాంతులతో మెరిసిన చర్చిలు

ప్రజాశక్తి - చీరాల

క్రిస్మస్ పండుగ సందర్భంగా పట్టణం లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలతో వేడుకలు చేశారు. చర్చ్ రోడ్డులో ఇరువైపులా ఏర్పాటు చేసిన విద్యు త్ అలంకరణలు ఆకట్టుకున్నాయి. రంగు రంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. హయ్యర్‌పేటలో విద్యుత్ అలంకరణ ఆ ప్రాంతానికి ప్రత్యేక శోభ తీసుకొచ్చింది. మరిమ్మపేట, జాన్‌పేట, ఆనందపేటతో పాటు దళిత కాలనీలన్నీ విద్యుత్ కాంతులతో దగదగలాడాయి. సురేష్ మహల్ వద్ద స్థానికులు ఏర్పాటు చేసిన నక్షత్రపు ఆర్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పశువుల పాకలో క్రీస్తు జన్మించిన తీరును వివరిస్తూ రోడ్డుకు ఇరువైపులా క్రిస్మస్ చెట్లను విద్యుత్ కాంతులతో అలంకరించడం మరింత వన్నెతెచ్చింది. హారీస్‌పేటలో 1940లో స్థాపితమైన జీవాలయం ప్రార్థన మందిరానికి ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణ సందర్శకులను ఆకట్టుకుంది.

చర్చ్ రోడ్డులో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు

విజేతలకు ప్రశంసా పత్రాలు అందిస్తున్న అధికారులు

జాతీయ సైన్స్ ఫేర్‌కు రెండు ప్రాజెక్టులు

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో జిల్లాకు చెందిన రెండు ప్రాజెక్టులు దక్షిణ భారత స్థాయి సైన్స్ ఫేర్‌కు ఎంపికైనట్లు జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ తెలిపారు. విజయవాడ ప్రైవేట్ రిసార్ట్స్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో సైన్స్ ఫెయిర్‌లో ఎంపికైన విజేతలకు ప్రశంసా పత్రాలు అందించినట్లు తెలిపారు. విజేతల వివరాలు ప్రకటించారు. వ్యక్తిగత విభాగంలో జె పంగులూరు మండలం బూదవాడ జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎన్ యాస్మిన్ తయారు చేసిన ఎర్గోనామిక్ టూల్స్ అనే అంశంపై ప్రాజెక్ట్ దక్షిణ భారత స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైందని అన్నారు. ఉపాధ్యాయ విభాగంలో వేటపాలెం జెడ్‌పి హైస్కూల్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయిని బి నీలిమ తయారు చేసిన న్యాచురల్ రిసోర్స్ ఫర్ సస్టైనబుల్ ఫ్యూచర్ అనే ప్రాజెక్ట్ దక్షిణ భారత స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన ప్రాజెక్టులను రూపొందించిన విద్యార్థిని యాస్మిన్, గైడు ఉపాధ్యాయులు పి శ్రీనివాసరావు, బి నీలిమను డిఇఒ డి శ్రీనివాస్ సింగ్ అభినందించారు.

సర్టిఫికేట్ అందుకుంటున్న విద్యార్థిని నందవరపు యాస్మిన్

సౌత్ ఇండియా స్థాయి ప్రదర్శనకు ఎంపిక

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని బూదవాడ జెడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని తయారు చేసిన ప్రాజెక్టు దక్షిణ భారతదేశ స్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం పూసల రఘురామయ్య తెలిపారు. ఈనెల 23, 24 తేదీల్లో విజయవాడలో రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించగా తమ పాఠశాల వృక్ష శాస్త్ర అధ్యాపకులు పెట్లూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 9వ తరగతి విద్యార్థిని నందవరపు యాస్మిన్ 'ఏరోనాటికల్ టూల్స్'అనే రైతులకు ఉపయోగపడే పరికరాలు తయారు చేసి ప్రదర్శించారు. ఈ ప్రాజెక్టు 2026 జనవరిలో హైదరాబాదులో జరిగే దక్షిణ భారత దేశ స్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా గైడ్ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు, విద్యార్థిని నందవరపు యాస్మిన్‌ను అభినందించారు.

శంకుస్థాపన చేస్తున్న అనగాని శివప్రసాద్

జలజీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - నగరం

మండలంలోని కొలగానివారిపాలెంలో జలజీవన్ మిషన్ ద్వారా రూ.15.60 లక్షలు, మీసాలవారిపాలెంలో రూ.45 లక్షలతో ఏర్పాటు చేయబోతున్న ఇంటింటా త్రాగునీరు ప్రాజెక్టుకు మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ పిఓసి మత్తి భాస్కర్, టీడీపీ మండల అధ్యక్షులు చింతల సుబ్బారావు, కొలగానివారిపాలెం సర్పంచ్ భీమా శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ కందుల తిరుపతిరావు

మాదకద్రవ్యాలపై అవగాహన

ప్రజాశక్తి - నిజాంపట్నం

విద్యార్థినీ, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ కందుల తిరుపతిరావు అన్నారు. ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు మండలంలోని పల్లపట్ల పంచాయతీ సింకపాలెం జెడ్పి హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నిర్మూలన, సీసీ కెమెరాలు ప్రాధాన్యత, మహిళలు, చిన్నపిల్లల పట్ల జరుగుతున్న నేరాలు గురించి, నూతన చట్టాల పట్ల అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి వీటిపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. చెడు అలవాట్లకు లోనవకుండా సేవా భావంతో విద్యా బుద్ధులు అలవర్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పారు.

మాట్లాడుతున్న యద్దనపూడి ఎఒ కుమారి

ఈ-పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరం, సూరవరపుపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ కుమారి మాట్లాడుతూ రబీ సీజనుకు ఇ పంట నమోదు మొదలు పెట్టామని తెలిపారు. పంటలు సాగు చేసిన రైతులు తమ పంటలు నమోదు చేయించుకోవాలని తెలిపారు. కౌలు రైతులు భూమి ఖాతా నెంబర్, సర్వే నంబర్, సాగుదారుని ఆధార్ తీసుకువచ్చి పంట నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ జిఒ 740 ప్రకారం నల్లబర్లీ పొగాకు సాగు నిషేధమని తెలిపారు. తెల్ల బర్లీ సాగు చేసే వాళ్ళు కంపెనీ నుండి 100శాతం కొనుగోలు ఒప్పంద పత్రం తీసుకోవాలని అన్నారు. పెసరలో రసం పీల్చు పురుగులైన తామర పురుగు ఉధృతిని గమనించారు. నివారణ చర్యలు వివరించారు. వివిఎ సీమా పాల్గొన్నారు.

క్రిస్మస్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - అద్దంకి

నియోజకవర్గ ప్రజలకు వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు జన్మించిన పవిత్ర దినం శాంతి, ప్రేమ, కరుణకు చిహ్నమని కొనియాడారు. క్రీస్తు బోధించిన ప్రేమ, సహనం, సేవా భావం ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం

బట్టలు పంపిణీ చేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి

కుల, మతాలకు అతీతంగా అర్హులకు పథకాలు అమలు చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. ఏసుక్రీస్తు అనుసరించిన మార్గం అందరికీ అనుసరణీయమని అన్నారు. నియోజకవర్గం స్థాయిలో బుధవారం జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని పాస్టర్లకు నూతన వస్త్రాలు బహుకరించారు. క్రైస్తవుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. తమ ప్రభుత్వం కొలువుదీరగానే పాస్టర్లకు చెల్లించాల్సిన రూ.51కోట్ల గౌరవ వేతన బకాయిలు వెంటనే విడుదల చేసినట్లు గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో మొదటిసారి క్రైస్తవులకు గౌరవ వేతనం అందించిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. కుల, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఓటేసిన వాళ్లను ఒకలా, వేయని వాళ్లను మరోలా చూసినట్లు ఆరోపించారు. కుల, మతాల మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందే పనులకు తాము వ్యతిరేకమని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన ఐదు సార్లులో తన విజయానికి అన్ని వర్గాల ప్రజలు కృషి చేశారని హర్షం వ్యక్తం చేశారు. క్రైస్తవులు, హిందువులు, ముస్లింలనే భేదం లేకుండా సమానంగా చూస్తున్నట్లు తెలిపారు. అందరికీ సహాయం చేస్తున్నట్లు తెలిపారు.

సంతమాగులూరు : సమాజ హితం కోరుకునేవే ఏసుక్రీస్తు బోధనలని ఎఎంసి చైర్మన్ తేలప్రోలు రమేష్ అన్నారు. మండలంలోని కుందుర్రులోని ప్రధాన ప్రార్థన మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వందమంది పేద మహిళలకు తన సొంత నిధులతో చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుందుర్రు సొసైటీ చైర్మన్ కొప్పక కొండలు, బోడేపూడి రామారావు, రావులపల్లి వెంకయ్య, పాస్టర్లు పాల్గొన్నారు.

కొల్లూరు : తెలుగుదేశం ఆధ్వర్యంలో కొల్లూరులోని ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ నందు సెమి క్రిస్మస్ వేడుకల్లో శాసన సభ్యులు నక్క ఆనందబాబు పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, దైవ సేవకులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ చేస్తున్న ఎఎంసి చైర్మన్ టి రమేష్

కొల్లూరులో కేకు కట్ చేస్తున్న ఎంఎల్ఎ ఆనందబాబు

వినియోగదారుల హక్కులు పరిరక్షించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జెసి భావన

ప్రజాశక్తి - బాపట్ల

వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాల పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ హైస్కూలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వినియోగదారులు మోసపోకుండా అవసరమైన చట్టాలు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం 2019 ప్రకారం వినియోగదారులు మోసపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అందుకు జిల్లాలో వినియోగదారుల పరిరక్షణ కమిటీలు, స్వచ్ఛంద సేవా సంస్థలు తమ వంతు కర్తవ్యం నిర్వర్తించాలని అన్నారు. ఈ సందర్భంగా 2025 జాతీయ దినోత్సవ అవార్డులు పంపిణీ చేశారు. కల్తీ నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వస్తువులు, ఆహార దార్థాల నాణ్యత, పరిమాణం తెలుసుకోవడం వినియోగదారిని హక్కు అని తెలిపారు. వీటిపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి, తూనికలు కొలతల అధికారులు, ఆహార తనిఖీ అధికారి, ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా చైర్మన్ కొండపల్లి వెంకయ్య, సాయి మురళి కృష్ణ, దీపకళా, ప్రధాన కార్యదర్శి ఆట్ల బాలాజీరెడ్డి పాల్గొన్నారు.

నేటి తరానికి స్ఫూర్తి 'జీవపరిణామం' గ్రంథం

ప్రజాశక్తి - ఇంకొల్లు

భారత హేతువాద సంఘం ప్రధాన కార్యదర్శి మేడూరి సత్యనారాయణ రచించిన జీవపరిణామం గ్రంథం నేటి తరానికి స్ఫూర్తి ఇస్తుందని మార్కాపురం డిప్యూటి డిఇఒ మామిళ్ళపల్లి శ్రీనివాసులు పేర్కొన్నారు. మద్దిరాలపాడు పివిసి హైస్కూలులో జరిగిన జీవపరిణామం గ్రంథావిష్కరణ సభలో ఆయన మాట్లాడారు. జీవ పరిణామం క్రమంలో మానవుడు ఆవిర్భవించాడని అన్నారు. మానవుడు తన మేధస్సుతో సమాచార సాంకేతిక యుగంలో జీవిస్తున్నాడని అన్నారు. సాంస్కృతిక పరిణామం జరుగుతుందని అన్నారు. మానవుడు తన జ్ఞాన శక్తితో అంతరిక్షాన్ని జయించాడని అన్నారు. మనుషుల భావాల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా మేడూరి సత్యనారాయణను అభినందించారు. మేడూరి రచించిన 'ఉపాధ్యాయ ఉద్యమం' గ్రంథాన్ని ఉపాధ్యాయ ఉద్యమనేత సిహెచ్ రామాంజనేయులు ఆవిష్కరించి సమీక్ష చేశారు. సభకు పాఠశాల హెచ్ఎం షేక్ కరిముల్లా అధ్యక్షత వహించారు. తొలుత పాఠశాల కరస్పాండెంట్ పెనుబోతు సుబ్బారావు, విశ్రాంత ఉపాధ్యాయులు మేడూరి పూర్ణచంద్రరావు చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. సభలో పాఠశాల పూర్వ హెచ్ఎం మారెళ్ళ వెంకట్రావు, డాక్టర్ సుధాకర్, మంచికంటి వెంకటేశ్వరరెడ్డి, ఎనికపాటి సుబ్బారావు, మహబూబ్ ఖాన్, పరిటాల సుబ్బారావు, మేడూరి నాగేశ్వరరావు, మేడూరి నాగేశ్వరి, రావి నాగేశ్వరి పాల్గొన్నారు.

పార్లమెంట్ అభివృద్ధి కమిటీలో బాపట్ల నాయకులు

ప్రజాశక్తి - బాపట్ల

అభినందిస్తున్న నరేంద్రవర్మ

బాపట్ల పార్లమెంట్ టిడిపి కమిటీలో బాపట్ల నియోజక వర్గానికి చెందిన పలువురు నాయకులకు అధిష్టానం కీలక బాధ్యతలు అప్పగించిందని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. బాపట్ల పట్టణానికి చెందిన అల్లం గోపాల కృష్ణ, మద్దాల మునలయ్య పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా నియమితులైనట్లు తెలిపారు. పట్టణానికి చెందిన షేక్ ఫరీద్ మస్తాన్, స్టువర్టుపురంకు చెందిన చుక్కా పాల్ రాజ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా, పార్లమెంట్ అధికార ప్రతినిధులుగా సోపాటి గ్లోరియా యానెట్, కలకోట పద్మజ, అంగలకుదురు భవన, కూచిపూడి ఝాన్సీ రాణి నియమితులైనట్లు తెలిపారు.

టిడిపి పార్లమెంట్ కార్యదర్శిగా సుధారాణి

ప్రజాశక్తి - పర్చూరు

దాసి సుధారాణి

తెలుగుదేశం బాపట్ల పార్లమెంట్ కార్యదర్శిగా నాగులపాలెం సర్పంచ్ దాసి సుధారాణిని బుధవారం నియమించారు. తనను టిడిపి కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు మక్కెన శేఖర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి దాసరి ఉషారాణి, ఎపి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ శంషుద్దీన్, పలువురు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

టిడిపి బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులుగా రావిపాటి

ప్రజాశక్తి - యద్దనపూడి

రావిపాటి సీతయ్య

మండలంలోని పోలూరుకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు రావిపాటి సీతయ్య బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులుగా స్థానిక శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు సిపార్సుతో నియమితులైనట్లు తెలిపారు. ఆయన నియామకం పట్ల టిడిపి నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

28న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక రోటరీ భవన్లో ఈనెల 28న ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్ బుధవారం తెలిపారు. ఉచిత వైద్య శిబిరం ఉదయం 9 నుండి 3గంటల వరకు నిర్వహిస్తారని చెప్పారు. జనరల్ మెడిసిన్, గైనకాలజీ, జనరల్ సర్జరీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, డెంటల్ సంబంధిత రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల రైల్వే స్టేషన్ 1వ నెంబరు ప్లాట్ ఫారం వద్ద గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. జిఆర్పి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం తెల్లవారు జామున వెళ్లే రైళ్లలో ఏదో ఒక రైలు కింద పడి మరణించి ఉండొచ్చని జిఆర్పి సిబ్బంది తెలిపారు. మృతుడి వివరాలు తెలియలేదని అన్నారు. మృతుడి స్థితిని బట్టి యాచకుడని, 40 నుండి 45ఏళ్ళ వయసు ఉండొచ్చని భావిస్తున్నారు. మృతదేహాన్ని ఏరియా వైద్యశాల శవాగారంలో ఉంచినట్లు తెలిపారు. వివరాలు తెలిసిన వాళ్లు తమ స్టేషన్లో తెలియజేయాలని ఎస్ఐ సరస్వతి తెలిపారు.

ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలి..

కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో జరుగుతున్న వివిధ ప్రాజెక్టు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, రైల్వే, పర్యాటక, ఫిషరీస్, విద్య, వైద్య శాఖలకు సంబంధించి జిల్లాలో జరుగుతున్న ప్రాజెక్టు పురోగతిపై సంబంధిత శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న వివిధ ప్రాజెక్టుల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాడరేవు-పిడుగురాళ్ల జాతీయ రహదారి- 167 ఏ త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. గుంటూరు- నిజాంపట్నం రహదారి నిర్మాణం, నిడుబ్రోలు- చందోలు ఆర్ అండ్ బి రహదారి విస్తీర్ణం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. హరిత రిసార్ట్ భవనం ఆధునికీకరణ పనులు వేగంగా చేపట్టాలన్నారు. చీరాల ఏరియా ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణం అత్యంత వేగంగా చేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ నిర్మాణం త్వరలో పూర్తిచేసి ప్రారంభించాలన్నారు. ఆక్వా సెంటర్, భవిత సెంటర్ల ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించాలన్నారు. పిల్లల సంక్షేమానికి తగినట్టుగా నిబంధనలు సవరించుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులను తొలగించుకుంటూ లక్ష్య సాధన వైపు అధికారులు పనిచేయాలన్నారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

'ఉపాధి' పాత చట్టాన్ని కొనసాగించాలి..

డ్వామా పీడీకి వ్యకాసం వినతి

ప్రజాశక్తి-ఒంగోలు

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన విబి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేసి, పాత చట్టాన్ని సమర్థవంతంగా నడపాలని ప్రకాశం జిల్లా నీటియాజమాన్య సంస్థ కార్యాలయంలో బుధవారం డ్వామా పీడీ. జి జోషఫ్ కుమార్‌కి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఇటీవల ముగిసిన పార్లమెంటు సమావేశాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరుతో ఉన్న పాత చట్టాన్ని రద్దు చేస్తూ వికసితభారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అజీవక మిషన్ గ్రామీణ్ పేరుతో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టంలో ఉన్న సారాంశం అంతా పేదల పొట్ట కొట్టి, కార్పొరేట్ల కొమ్ముగాసేదిగా ఉందని, తక్షణమే దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త చట్టాన్ని రద్దు చేసి పాత చట్టాన్ని మెరుగుపరిచి అమలు చేయాలని అర్జీని పిడికి అందజేశారు. డ్వామా పీడీ. జి. జోసఫ్ కుమార్ మాట్లాడుతూ అర్జీలో ఉన్న అంశాలను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వానికి, పై అధికారులకు అందజేస్తానని తెలిపారు.

డ్వామా పీడీకి అర్జీ ఇస్తున్న కంకణాల

జీతాలు రాక.. పారిశుధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-సంతనూతలపాడు

గత నాలుగు నెలలు గడిచి, ఐదో నెల చివరికి వచ్చినా.. జీతాలు ఇవ్వని కారణంగా గత రెండు రోజుల నుంచి సంతనూతలపాడు పంచాయతీ పారిశుధ్య కార్మికులు పనులు నిలిపేశారు. బుధవారం నాడు స్థానిక బస్టాండ్ సెంటర్లో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ తక్కువ వేతనంతో పనిచేస్తున్న కార్మికులకు నాలుగు నెలల పాటు జీతాలు ఇవ్వకపోతే కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. పండగలు వచ్చినా అధికారులు, ప్రజాప్రతినిధులు, పాలకవర్గం పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీతాలు ఇవ్వకపోతే భవిష్యత్తులో నిరవధిక సమ్మెకు వెళ్ళాల్సి వస్తుందని హెచ్చరించారు. గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ దుంపా చెంచిరెడ్డి, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు ధర్నా శిబిరం దగ్గరకు వచ్చి.. తాము కొంత అడ్వాన్స్ ఇస్తామని, పనిలోకి వెళ్లమని రిక్వెస్ట్ చేసిన కారణంగా ధర్నా విరమించి కార్మికులు పనిలోకి వెళ్లారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బంకా సుబ్బారావు, నాయకులు వి.సంపత్, కార్మికులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

ఒక్కరోజులో

రూ.63.47 లక్షల పన్ను వసూలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరపాలక సంస్థలో బుధవారం ఒక్కరోజే 63 లక్షలా 47 వేల రూపాయలు పన్ను వసూలైంది. పెండింగ్ బకాయిలపై నగరపాలక సంస్థ సిబ్బందితో కమీషనర్ సోమవారం నాడు సమావేశం నిర్వహించి ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవారం ఒక్కరోజే 63 లక్షలా 47 వేల రూపాయలు పన్ను వసూలైంది. బకాయిలు పూర్తి స్థాయిలో వసూలయ్యే వరకు ఈ ప్రత్యేక టీమ్‌లు నిరంతరం పనిచేయాలని కమిషనర్ వెంకటేశ్వరరావు సిబ్బందిని ఆదేశించారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

చలి తీవ్రతను దష్టిలో పెట్టుకుని పేదలు, నిరాశ్రయులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం నాడు ఫుట్‌పాత్‌లపై నివసించే నిరాశ్రయులు, నిరుపేదలు, యాచకులు మొత్తం వంద మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. దోస్తీ ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో తూనుగుంట్ల సాంబశివరావు వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులు సురేష్ కుమార్, జగదీష్ కుమార్ అందించిన ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ మారెళ్ళ సుబ్బారావు, నత్తల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మద్దినేని హరిబాబు

గత వైసిపి ప్రభుత్వంలో అరాచకాలు తప్ప అభివృద్ధి లేదు..

టిడిపి మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

గత వైసిపి పాలనలో అరాచకాలు తప్ప అభివృద్ధి లేదని టీడీపీ మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు అన్నారు. మండల టీడీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడులు, మహిళలపై అత్యాచారాలు, వ్యక్తిగత విమర్శలు తప్ప వైసీపీ ప్రభుత్వంలో అభివద్ధి ఏమీ జరగలేదని ఆరోపించారు. మండలంలోని ఒక వైసీపీ నాయకుడు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక... రెండేళ్లలో ఇరగదీసిందేమీ లేదని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. మీటింగుల్లో జనంతో మర్యాదగా మాట్లాడటం వైసిపి నాయకులు నేర్చుకోవాలని హితవు పలికారు. సమావేశంలో తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, టీఎన్టీయూసీ మండల అధ్యక్షులు పావులూరి నారాయణస్వామి, తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు ఎన్.మాధవీలత, సొసైటీ డైరెక్టర్ నరసింహారావు పాల్గొన్నారు.

హద్దు రాళ్లను తొలగిస్తున్న అధికారులు, సిబ్బంది

అనధికార లేఅవుట్లలో ప్లాట్లు తొలగింపు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

రాష్ట్ర ప్రభుత్వం అనధికార లేఅవుట్లలోని అక్రమ ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారి ప్లాట్లు తొలగించే కార్యక్రమాన్ని ఒంగోలు నగరపాలక సంస్థ అధికారులు ప్రారంభించారు. ఈ ప్రక్రియలో భాగంగా బుధవారం నాడు ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని కొప్పోలు, రాజీవ్ గృహకల్ప మరియు పోతురాజుపాలెం సచివాలయ పరిధిలోని సర్వే నెం.625,26,36 అనుమతులు లేని అక్రమ లేఅవుట్‌లను తొలగించారు. పై ప్రాంతాలలో అక్రమ లేఅవుట్లు లోని హద్దు రాళ్లను జె.సి.బి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ ఎ.సి.పి జెడ్.సుధాకర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని అనధికార లేఅట్లను ఏర్పాటు చేసిన యజమానులు తమ ప్లాట్లను మరియు అనధికారిక లేఅట్లను యల్.ఆర్.యస్ స్కీము క్రింద క్రమబద్ధీకరించుకోవాలని, అలా చేయని పక్షంలో అనధికార లేఅవుట్ లలోని ప్లాట్లు తొలగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కె. బాబు రావు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ షేక్ రసూల్, మరియు పట్టణ ప్రణాళిక సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతి కల్పించాలి..

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న తెలుగు, హిందీ, సంస్కృత ఉపాధ్యాయులు, పీ.ఈ.టీలకు ఇతర ఉపాధ్యాయులతో సమానంగా ఉద్యోగోన్నతి సౌకర్యం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ డిమాండ్ చేసింది. ఆ మేరకు బుధవారం నాడుసంఘం జిల్లా అధ్యక్షుడు కోడూరి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని, లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని టీచర్స్ గిల్డ్ నేతలు హెచ్చరించారు.

ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు వేర్వేరు ప్రకటనల్లో ఆకాంక్షించారు. ఈ క్రిస్మస్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు.

'దామచర్ల' శుభాకాంక్షలు

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ క్రైస్తవులకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

నగర వీధుల్లో 'నూతన' కాంతులు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

క్రిస్మస్, న్యూఇయర్, సంక్రాంతి సందర్భంగా నగరంలోని ప్రధాన రహదారుల్లో డివైడర్లపై కాంతులు వెదజల్లేలా.. హరివిల్లును తలపించేలా లైటింగ్ ఏర్పాటుచేశారు. కలెక్టర్ ఆఫీస్ నుండి.. డీమార్ట్ వద్ద ఉన్న సింహం బొమ్మ వరకూ మరియు కలెక్టర్ క్యాంపు ఆఫీస్ రోడ్డు వరకు, రైల్వే స్టేషన్ రోడ్డు వరకు ఈ విద్యుత్ కాంతులు ఏర్పాటుచేశారు. నగరంలోని మిగతా ప్రధాన రహదారుల్లో జనవరి ఒకటి లోగా లైటింగ్ ఏర్పాటు పూర్తవుతుందని నగర పాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సూచనలతో ఈ లైటింగ్ ఏర్పాటుచేశామని పేర్కొన్నారు.

డీమార్ట్ ఎదురుగా ఉన్న డివైడర్లపై విద్యుత్ కాంతులు


కాంతులీనుతున్న డివైడర్లు